క్లుప్తంగా

దివ్యజ్యోతి, అమ్మవారి పటాల ఊరేగింపు



ఊరేగింపులో పాల్గొన్న మాలధారులు

రామగిరి (నల్లగొండ): తిప్పర్తి మండలంలోని సర్వారం గ్రామంలో ఆదివారం శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ–గోపయ్య స్వామివార్ల మాలధారులు దివ్య జ్యోతి, అమ్మవారి పటాలను ఊరేగించారు. ఇంటి ముందుకు వచ్చిన మాలధారులకు గ్రామంలోని మహిళలు మంగళ హారతులు, పూలు పండ్లతో స్వాగతం పలికారు. కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గురుస్వామి గంట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్ ప్రతులు దహనం



నిరసన తెలుపుతున్న నాయకులు

నకిరేకల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదంటూ నకిరేకల్‌లో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కందాల ప్రమీల, మర్రి వెంకటయ్య, రాచకొండ వెంకట్‌గౌడ్, వెంకట్‌రంగారెడ్డి, వంటిపాక వెంకటేశ్వర్లు, గింజల లక్ష్మీ, బచ్చుపల్లి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పండ్లు పంచుతున్న నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్: బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం నల్లగొండ పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వర్షిత్‌రెడ్డితో కేక్ కట్ చేయించి ఘనంగా సత్కరించారు. అనంతరం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసి పలువురికి వివిధ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. నాగం ఆస్పత్రి మేనేజర్ పకీరు మోహన్‌రెడ్డి, కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి, బీజేపీ నాయకులు వంగూరి రాఖీ, గడ్డం మహేష్, నరేందర్‌రెడ్డి, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

పల్లె కిశోర్‌కుమార్‌కు కంకణ ప్రదానోత్సవం



కిశోర్‌ను సత్కరిస్తున్న ఫౌండేషన్ సభ్యులు

నల్లగొండటౌన్: సూర్యాపేట ఎస్పీ కార్యాలయంలో ఏఎస్ఐగా పనిచేస్తున్న డా.పల్లె కిశోర్ కుమార్‌ను ఆదివారం హైదరాబాద్‌లో రితిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానించి కంకణ ప్రదాన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఏసీపీ రాందాస్ సిద్ధాంతి, సుబ్రమణ్యం, గౌస్ అలీఖాన్, జగదీశ్వరి పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న అయితగోని వెంకన్న

శాలిగౌరారం: త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 7న తుంగతుర్తిలో జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సన్నాహక సమావేశాన్ని జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న కోరారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశానికి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. చాడ హతీష్‌రెడ్డి, కట్ట వెంకట్‌రెడ్డి, గుండా శ్రీనివాసులు, గుజిలాల్ శేఖర్‌బాబు, పాక రాములు, యాదయ్య, చలకాని కొమరయ్య, కంది మహేశ్, బస్వరాజ్ పాల్గొన్నారు.

'గావ్ చలో బస్తీ చలో' విజయవంతం చేయాలి

మాడుగులపల్లి : లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతే లక్ష్యంగా బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న 'గావ్ చలో బస్తీ చలో' అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు బొమ్మకంటి నర్సింహ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

యాసంగిలో తగ్గిన వరిసాగు

- ఈ ఏడాది సరిపడా కురవని వర్షాలు
- భూగర్భ జలాలు పడిపోయి ఎండిన కుంటలు, చెరువులు



మునుగోడులో వరి నాటు వేస్తున్న కూలీలు

మునుగోడు: ఎలాంటి సాగు నీటి వనరులు లేని మునుగోడు మండలంలో రైతులు కేవలం భూగర్భ జలాలపై ఆధారపడి వరి పంట సాగు చేస్తారు. ఈ ఏడాది అంతంత మాత్రంగానే వర్షాలు కురవడంతో ఏ ఒక్క గ్రామంలో కూడా చెరువులు కుంటలు నిండక భూగర్భ జలాలు భారీగా పడిపోయాయి. దీంతో రైతులు ఈ యాసంగి సీజన్‌లో వరి పంటను తక్కువగా సాగు చేస్తున్నారు.

9 వేల ఎకరాల్లో వరి సాగు

మునుగోడు మండల వ్యాప్తంగా 26 గ్రామ పంచాయతీల్లో 49,550 ఎకరాల సాగు భూమి ఉంది. ఆ భూమిలో 17,550 మంది రైతులు ప్రతి ఏటా పత్తి, వరి పంటలను అధికంగా సాగు చేస్తుంటారు. గత వానాకాలం సీజన్‌లో రైతులు మండలవ్యాప్తంగా 35 వేల ఎకరాల్లో పత్తి, 13,870 ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. ప్రస్తుత యాసంగి సీజన్‌లో ఇప్పటివరకు దాదాపు 9 వేల ఎకరాల్లో వరి నాట్లు వేశారు. మరో 15 రోజుల్లో ఇంకా 500 ఎకరాల వరకు వరిసాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు భావిస్తున్నారు. దీంతో వానాకాలం సీజన్ కంటే యాసంగి సీజన్‌లో దాదాపు 4 వేల ఎకరాలకుపైగా సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం ఉంది. గత ఏడాది యాసంగిలో దాదాపు 13,200 ఎకరాల్లో వరి సాగు చేశారు.

సాగు విస్తీర్ణం తగ్గడానికి కారణాలు ఇవీ..

భూగర్భ జలాలు భారీగా పడిపోవడంతో మునుగోడు మండలంలోని పలు గ్రామాల చెరువులు, కుంటల్లో నీరు నిల్వ లేక ఈ యాసంగిలో సాగు విస్తీర్ణం తగ్గింది. అంతే కాకుండా గతంలో వర్షాకాలంలో మూడు, నాలుగుమార్లు పారే మునుగోడు పెద్ద వాగు ఈ ఏడాది కనీసం ఒకమారైనా పారలేదు. దీంతో భూగర్భ జలాలు పడిపోయి వాగును ఆనుకుని ఉన్న దాదాపు 10 గ్రామాల్లోని రైతుల బోర్ల నీరు పోయడం లేదు.

గత యాసంగి కంటే తక్కువ సాగు చేశారు



ఈ యాసంగి సీజన్‌లో వరి సాగు గత ఏడాది యాసంగి కంటే తక్కువ చేశారు. ఇప్పటివరకు మండల వ్యాప్తంగా 9 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. గత యాసంగిలో 13,200 ఎకరాల్లో సాగు చేశారు. గతంలో ఐదు నుంచి పది ఎకరాలు సాగుచేసే రైతులు భూగర్భ జలాలు భారీగా పడిపోవడంతో అందులో సగం మాత్రమే సాగు చేశారు. మరో 15 రోజుల్లో 500 ఎకరాల్లో నాట్లు వేసే అవకాశం ఉంది.

– ఎస్. శ్రీనివాస్‌గౌడ్, మండల వ్యవసాయ అధికారి

మూడు ఎకరాల్లో వరి సాగు చేశా



నాకున్న రెండు ఎకరాలకు తోడు మరో ఆరు ఎకరాల భూమిని కౌలుకు తీసుకుని ప్రతి ఏటా వరి పంట సాగు చేస్తా. కానీ ఈ యాసంగిలో కేవలం మూడు ఎకరాలు మాత్రమే సాగు చేశా. గత ఏడాది యాసంగలో 6 ఎకరాలు సాగు చేశా. కానీ ఈ ఏడాది భూగర్భ జలాలు పడిపోవడంతో 3 ఎకరాల వరి పంట సాగు చేశా.

– శిరగమళ్ల వెంకన్న, కౌవులు రైతు, చీకటిమామిడి

దరఖాస్తుల ఆహ్వానం

రామగిరి(నల్లగొండ): తిప్పర్తి మండలంలోని మోడల్ స్కూల్‌లో 2024–25 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశానికి, 7 నుంచి 10వ తరగతిలో మిగిలిన సీట్లలో చేరడానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రిన్సిపాల్ పోతురాజు నరహరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రవేశ పరీక్షకు ఫిబ్రవరి 22వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 6వ తరతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 7వ తేదీన ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 7 నుంచి 10వ తరగతిలో మిగిలిన సీట్లకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటుందన్నారు. www.telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మానం



ఉప సర్పంచ్, వార్డు సభ్యులను సన్మానిస్తున్న గ్రామస్తులు

కనగల్: పదవీకాలం పూర్తి చేసుకున్న దోరెపల్లి గ్రామ ఉప సర్పంచ్ దాసరి వెంకన్న, వార్డు సభ్యులకు ఆదివారం గ్రామంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మాదగాని విజయలక్ష్మిశంకర్, నకిరేకంటి నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేపు బీజేపీ సమావేశం



కరపత్రాలు విడుదల చేస్తున్న శ్యాంసుందర్ రావు

నకిరేకల్ : విజన్ భువనగిరి పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 6వ తేదీన నకిరేకల్ బీజేపీ నకిరేకల్ అసెంబ్లీ సెగ్మెంట్ సమావేశం నిర్వహిస్తున్నామని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పీవీ.శ్యాంసుందర్‌రావు తెలిపారు. నకిరేకల్‌లో ఆదివారం ఆయన సెగ్మెంట్ సమావేశం ప్రచార పత్రాలను విడుదల చేసి మాట్లాడారు. ఈ సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ మండల వెంకన్న, నాయకులు దాసరి మల్లేశం, పోతంశెట్టి రవీందర్, పల్స శ్రీనుగౌడ్, యానాల శ్రీనివాస్‌రెడ్డి, గుడుగుంట్ల సాయన్న తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేయాలి



మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

నల్లగొండటౌన్: ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక దొడ్డి కొమరయ్య భవన్‌లో జరిగిన తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన ఈ పదేళ్ల కాలంలో ఐసీడీఎస్‌కు క్రమంగా బడ్జెట్ తగ్గిస్తూ వస్తోందన్నారు. అంగన్‌వాడీలకు పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్ బిల్లులు, అద్దె వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం యూనియన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పి.సరిత, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె.సునంద, ఉపాధ్యక్షులుగా పాదూరి లక్ష్మీ, డి.స్వప్న, షబానా, సుజాత, ప్రధాన కార్యదర్శిగా సముద్రమ్మ, సహాయ కార్యదర్శులుగా మణిరూప, ప్రకృతాంబ, నాగమణి, జ్యోతి, కోశాధికారిగా ప్రమీల, సోషల్ మీడియా కన్వీనర్‌గా సరిత, కోకన్వీనర్‌గా రేణుక, కార్యవర్గ సభ్యులుగా నాగమణి, శారద, ఝాన్సీ, భారతి, జ్యోతి, అనితలు ఎన్నికయ్యారు.

కృష్ణా జలాలపై కేంద్రం పెత్తనం తగదు



మాట్లాడుతున్న లొడంగి శ్రవణ్‌కుమార్

చిట్యాల: కృష్ణానది జలాల పంపకాలపై కేంద్రం పెత్తనం తగదని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్ అన్నారు. చిట్యాలలో ఆదివారం జరిగిన సీపీఐ చిట్యాల పట్టణ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ ప్రాజెక్టుల నీటి కేటాయింపుపై రాష్ట్ర విభజనలో పేర్కొన్న అంశాలను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. నీటి పంపకాలపై పదేళ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెలో రైతు, కార్మిక, కూలీ సంఘాల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సీపీఐ పట్టణ కార్యదర్శి ఎస్‌కే.షరీఫ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మండల కార్యదర్శి ఎండీ.అక్బర్, బొల్గూరు లింగయ్య, దేశగాని బాలరాజు, మేకల భిక్షం, కడగంచి రామలింగయ్య, దండిగ నర్సింహ, గుండాల సత్తయ్య, రావుల చినవెంకన్న, సూరకంటి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి



మాట్లాడుతున్న పాలకుర్తి కృష్ణమూర్తి

నల్లగొండ టూటౌన్: పెన్షనర్ల సమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఆదివారం యూటీఎఫ్ భవన్‌లో నిర్వహించిన అసోసియేషన్ జిల్లా సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పెన్షనర్లకు రావాల్సిన డీఏలను వెంటనే మంజూరు చేయాలని, నూతన పీఆర్సీని 2023 జూలై నుంచి అమలు చేసి 30 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈపీఎఫ్ పెన్షనర్లకు కనీస వేతనం రూ.9 వేలకు తగ్గకుండా ఇవ్వాలని, మెడికల్ అలవెన్స్ రూ.600 నుంచి రూ.2 వేలకు పెంచాలని కోరారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నూకల జగదీష్‌చంద్ర, పందిరి శ్యాంసుందర్, వి.బంగారయ్య, పరిపూర్ణాచారి, కుకుడాల గోవర్దన్, ఎండీ. అబ్దుల్ ఖాదర్, రమేష్, వనం వాణిశ్రీ, కుంభం సత్తిరెడ్డి, భిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

• ఆధునిక వైకుంఠధామం



నల్లగొండ పట్టణంలోని పాతబస్తీలో గల హిందూపూర్‌లో ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న వైకుంఠధామం ఆధునిక హంగులతో రూపుదిద్దుకుంటోంది. అన్ని సౌకర్యాలతో మున్సిపల్ అధికారులు వైకుంఠధామాన్ని తీర్చిదిద్దుతున్నారు. ఈ వైకుంఠధామాన్ని వచ్చే నెలలో ప్రారంభించనున్నారు.

– సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి



మాట్లాడుతున్న గోలి ప్రభాకర్

కేతేపల్లి : రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యంగా పనిచేయాలని బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు గోలి ప్రభాకర్ పిలుపునిచ్చారు. ఆదివారం కేతేపల్లి మండల కేంద్రంలో జరిగిన బీజేపీ మండల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలన్నారు. ఈ నెల 5 నుంచి 7వ తేదీ వరకు మండలంలో చేపట్టే గావ్ చలో అభియాన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా ఉపాధ్యక్షురాలు అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు కోరేళ్ల వెంకటేశ్వరరావు, మండల ప్రధాన కార్యదర్శి పిట్టల వెంకట్, నాగయ్య, జటంగి సైదులు, మహిళా మోర్చా అధ్యక్షురాలు విజయలక్ష్మి, గడ్డం వేణుగోపాల్ రెడ్డి, మల్లెబోయిన శంకర్, శేఖర్ పాల్గొన్నారు.

దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలి



నార్కట్‌పల్లి : మాట్లాడుతున్న తుమ్మల వీరారెడ్డి

కేతేపల్లి: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న తీరును ఎండగట్టేందుకు ఈ నెల 16న చేపట్టే దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు ఆదిమల్ల సుధీర్ పిలుపునిచ్చారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన గ్రామ పంచాయతీ కార్మికుల మండల జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జీపీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఆశీర్వాదం కోటయ్య, కార్యదర్శి సైదులు, వెంకటాచారి, భద్రయ్య, దానయ్య పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం చేయాలి

మర్రిగూడ: ఈ నెల 16న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని శివన్నగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో అబ్బనగోని యాదయ్య, మేడ ప్రకాశ్, పానకత్తుల వెంకటయ్య, మానుపాటి యాదయ్య, వట్టికోటి నరసింహ, ఏర్పుల సావిత్రి, గుణగోని సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దాం

నార్కట్‌పల్లి : కేంద్రంలోని బీజేపీ మతతత్వ విధానాలను ప్రతిఘటిస్తూ మోదీ ప్రభుత్వ వైఫల్యాలపై చార్జిషీట్ ప్రకటిద్దామని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సీఐటీయూ జిల్లా నాయకుడు జిట్ట నగేష్ అధ్యక్షతన జరిగిన చిట్యాల, నార్కట్‌పల్లి సీఐటీయూ అనుబంధ రంగాల కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల హక్కుల కోసం ఈ నెల 16వ తేదీన నిర్వహించనున్న భారత్ బంద్‌లో అన్ని కార్మిక సంఘాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి బయన్న, రాచకొండ శ్యాంసుందర్, నన్నెసాయబ్, లక్ష్మి, సంగీత, గోపాలు, మారయ్య, స్వామి, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

• ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటుకు సన్నాహాలు



నల్లగొండ పట్టణంలోని క్లాక్‌టవర్, హైదరాబాద్ రోడ్డు, దేవరకొండ రోడ్డు, బస్టాండ్ రోడ్డు, మిర్యాలగూడ రోడ్డు, రామగిరిలలో ట్రాఫిక్ సిగ్నల్స్ కోసం పోల్స్ ఏర్పాటు చేశారు. త్వరలో వీటికి ట్రాఫిక్ సిగ్నల్స్ లైట్స్ అమర్చనున్నారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

ఓలివ్ డెంటల్ వరల్డ్ ఆస్పత్రి ప్రారంభం



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దిల్ రాజు

నల్లగొండ : జగిని టెక్స్‌టైల్స్ వారి ఓలివ్ డెంటల్ వరల్డ్ ఆస్పత్రిని హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సినీ నిర్మాత దిల్‌రాజు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆస్పత్రిలో ఆధునిక మిషన్లు, కొత్త తరహా వైద్యం అందుతుందని, ప్రజలు ఓలివ్ డెంటల్ వరల్డ్ ఆస్పత్రి సేవలను వినియోగించుకోవాలన్నారు. ముందుగా మంత్రి వెంకట్‌రెడ్డి, నిర్మాత దిల్‌రాజులకు జగిని వెంకన్న బొకే అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిత్య జగిని, డాక్టర్ పూజ, సాయి జగిని, డాక్టర్ అర్జున్, శ్రీనివాస్, యుగంధర్, కల్వ ఉదయ్‌కుమార్, సుధాకర్ పాల్గొన్నారు.

దివ్యాంగుల పింఛన్ రూ.6 వేలకు పెంచాలి



పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

నల్లగొండటౌన్ : దివ్యాంగుల పింఛన్‌ను రూ.6 వేలకు పెంచడంతోపాటు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని వికలాంగుల జాతీయ వేదిక రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నల్లగొండలోని పోస్టల్ భవనంలో వేదిక జిల్లా సమావేశం జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 దివ్యాంగ హక్కుల పరిరక్షణ చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీలున్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అఫాన్‌అలీ, గౌరవ అధ్యక్షుడు పి.నర్సిరెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నారి ఐలయ్య, చేనేత సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 1988–89 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థుల ఆదివారం చిట్యాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సమ్మేళనంలో చిరుమర్తి యాదయ్య, పల్లె వెంకన్నగౌడ్, గంజి వెంకటేశం, దశరథరెడ్డి, మధు, రమాకాంత్, నరేందర్‌రెడ్డి, దాడి అరుణ, వరలక్ష్మి, జడల మల్లేశం, ఏళ్ల మల్లేశం, ఏళ్ల వెంకన్న, శౌధర్ పాల్గొన్నారు.